# నింగీ-నేలా

బండారులక్ష్మి



ఒక చేత్తో ట్రంకుపెట్టి— రెండోచేత్తో బామ్మ చేతిని పట్టుకొని— బస్‌స్టాండులో— గబగబా నడుస్తున్న ఆ పిల్ల— సన్నగా— పొడుగ్గా— చక్రాల్లాంటి కళ్ళు— ఒత్తయిన జుట్టు— చవకదయినా శుభ్రమయిన చీర— ఎర్రటి బొట్టు— ఆత్మవిశ్వాసాన్ని సూచించే ఎత్తైన ముక్కు— గుండె ధైర్యాన్ని వెల్లడించే ఒంపుతిరిగిన గడ్డం— గోపాలరావుగారి అమ్మాయిలా— సులోచనారాణి గారి కోడల్లా వున్న ఆ అమ్మాయి—

"బామ్మా రా" మాట్టా చూసింది శశిరేఖ.

బెంచీలమీద ఎవరూ డబ్బున్న ముసలాళ్ళు కనబడ లేదు. కనీసం వ్రేళ్ళకు ఉంగరాలు కూడా లేవు. జానెడేసి చుట్టలు తప్ప.

నిలబడివున్న బస్సు ఎక్కేసి—

ఖాళీగా వున్న సీటు చూసి గబగబా బామ్మను కూర్చోబెట్టి— పెట్టె పైనపెట్టి— తనూ కూర్చొని కిటికీలోంచి బయటికి చూసింది.

"ఎవరికోసమే చూస్తున్నావ్?" శశివంక విచిత్రంగా చూస్తూ అడిగింది బామ్మ.

"బామ్మా— ప్లాటుఫారం మీదా— బెంచీల మీదా — ఎవరైన డబ్బున్న జమిందారు కూర్చున్నాడనుకో — అతనికి ఏ గుండెనొప్పయినా వచ్చిందనుకో— అప్పుడు మనం— అదే— నేను— ప్రథమ చికిత్స చేసి— అతణ్ణి— అతడి ప్రాణాల్ని రక్షిస్తే— ఆ జమిందారు— మనల్ని వాళ్ళింటికి తీసికెళ్ళి మర్యాద చేసి— తన పెంకి కొడుకునిచ్చి పెళ్ళి చేసి— తాళాలగుత్తి—"

"శశీ— బస్ టికెట్టు తీసేవు కదా— చిల్లర ఎంతిచ్చాడు?" అంది బామ్మ. శశి ధోరణి ఆపుచేస్తూ—

"యిచ్చేడు లేవే— నువ్ మరీనూ." అంది వూహల్లోనించి బయటికి వస్తూ.


"పిచ్చి దద్దమ్మా— కోటీశ్వరుడికీ— లక్షాధి కారికీ— రైల్వే ప్లాటుఫారాల మీదానూ— బస్‌స్టాండు ల్లోనూ— అఘోరించే ఖర్మేం పట్టిందే— వాళ్ళకి కారులుంటాయి. మనలాంటి వాళ్ళని గేటుదగ్గర క్కూడా రానివ్వరు. తెలిసిందా?" గొంతుక చిన్నది చేసి గదమాయించింది బామ్మ.

ఆ విషయం తనకు తెలియదేవిటి? ఒకోసారి అలా అనిపిస్తుంది. ఏదైనా నవలల్లోలాగ— తన జీవితంలో కూడా అద్భుతం జరగకూడదా— ఈ యిబ్బందుల్ని తొలగిపోకూడదా— అని— మనసు వూహల్లోకి పోతుంది.

"బామ్మా— నీకు విజయవాడలో— తెలిసినావిడ ఎవరూ— మీ తోటికోడలి కూతురా! బాగా తెలిసినావి డేనా—" అనుమానంగా అడిగింది శశి—

బస్ దానిమట్టుకది గతుకుల్లోపడి సాగిపోతోంది.

"ఆ— మా తోటికోడలి కూతురు— కొత్తగుడు




లున్నాయి చూడూ— అక్కడ వుంటోంది. ఆవిడ కొడుక్కీ— కోడలికీ— వుద్యోగాలే— నేనావిడకు పెద్దమ్మనవుతాను. ఎందుకు తెలీదూ —" అంది బామ్మ విబ్బరంగా.

"నువ్వావిణ్ణి చూసి ఎంతకాలం అయిందే బామ్మా" శశికి యింకా అనుమానం తీరలేదు.

వెళ్ళేది క్రొత్త— వూరు చూస్తే చాలా పెద్దది. అసలు ఎడ్రస్ దొరుకుతుందా— వాళ్ళు గుర్తుపడ తారా— లోపలికి రమ్మంటారా— బామ్మ మాట పట్టుకొని— ఆవిడ వచ్చేసింది. రాక— చేసేది మట్టుకు ఏముంది?

అసలు ఆవిడ కొడుకూ— కోడలూ— అక్కడే వున్నారా? ట్రాన్స్ఫరయి ఎక్కడికయినా వెళ్ళి పోయారా— అన్నీ అనుమానాలే. తల్చుకుంటే అర చేతుల్లో చెమటలు పోస్తున్నాయి శశికి.

"అదేవిటే గోదావరి పుష్కరాలకు వచ్చినప్పుడు మాయింట్లోనేగా దిగింది. కృష్ణాపుష్కరాలకు రమ్మని మరీమరీ చెప్పింది. నీకు మేనత్తవుతుంది. చాలా కలుపుగోలు మనిషి." అంది బామ్మ నిశ్చింతగా.

"ఆవిడకు ఎంతమంది పిల్లలు?" యిద్దరు కొడుకులుగాని వుంటే— ఆవిడ యింకో కొడుకు దగ్గరకు వెళ్ళవచ్చుగా! అందుకని ఆరా తీసింది శశి.

"యిద్దరు కొడుకులు. ఒక కొడుక్కి పెళ్ళయింది. రెండోవాడికి పెళ్ళిపెటాకులూ లేవట్నున్నాయి. ఎక్కడో వుంటాడు." బామ్మ చేతిలో వక్కపొడి వేసుకొని— శశిచేతిలో కాస్త పోసింది.

బస్సేదుకి చల్లటిగాలి తగులుతోంది.

"అయితే మేనత్తకు ఒక డేరింగ్— హేండ్సమ్— యంగ్‌హీరో వున్నాడన్న మాట".

అయితే యింకేం తనరోజా స్కూటర్ వెనకాల. ఎక్కి ఆఫీస్‌కి డ్రాప్ అవచ్చు.

"ఛ— అలా లోకువివ్వకూడదు ముందే".

"మీ ఆఫీసెక్కడ శశీ" అంటాడు.

"లబ్బీపేట" అని చెప్తుంది.

"నేనూ అటే వెళ్ళాలి డ్రాప్ చేస్తాను రాకూడదూ!

అంటాడు.

"ఎందుకూ మీకు శ్రమ" అంటుంది శశి.

"ఎంతమాట. మీలాంటి అందగత్తెకు లిఫ్ట్ యివ్వడం శ్రమా! నేనూ నాస్కూటరూ చేసుకున్న పూర్వ జన్మ సుకృతం" అంటాడు.

సాయంత్రం ఆఫీసు వదిలే టైముకి గేటుదగ్గర రెడీగా స్కూటర్‌తో ఎయిరిండియావారి— మనిషిలా వొంగి— "ఆప్ కీ సేవామే" అంటూ— అలా సర్దాగా హోటల్‌కి— చల్లగాలికి పార్కుకి— ఆ తరువాత యింటికి.

యిద్దర్నీ చూసి బామ్మ— ఎంచక్కా చిలకా గోరింకాల్లా వున్నారని మురిసిపోయి—

బస్ హనుమాన్ జంక్షన్ దగ్గర కుదుపుతో ఆగింది.

"శశి ఓ డజను అరటిపళ్ళు కొనవే— తీరా అక్కడి కెళ్ళేక భోజనానికి పిలవుతుందో లేదో—" అంది బామ్మ.

"ఎందుకు పిలవదూ— మనల్ని చూడగనే సురేష్ మార్కెట్‌లోకి వెళ్ళి— ఏపిల్సూ— బ్రెడ్డూ— అన్నీ పట్టుకొచ్చేస్తాడు" అంది శశి.

"నీకుగాని మతిపోలేదు కదా! కాసేపు జమిందారంటావ్— కాసేపు సురేషంటావ్— నీ వరస చూస్తుంటే— నా మతి పోతోంది" అంది బామ్మ విస్తుపోతూ.

"అదికాదు బామ్మా— ఏదో సరదాగా అన్నాను" సర్దుకుంది శశి.

"అఘోరించావులే— అరటిపళ్ళు కొను" చిక్కంలోనించి రెండు రూపాయిలు తీసిచ్చింది వెంకాయమ్మ.

దీన్ని సరిగ్గా కట్టుకొయిదాల్లో వుంచకపోతే దీనివెర్రి— వెర్రితలలేసేలావుంది. అనుకుంది విట్టూరుస్తూ.

విజయవాడ బస్‌స్టాండులో ఆగింది బస్సు.

ప్రవాహంలావున్న ఆ జనాన్ని చూసి దిక్కుమొహం వేసి దిక్కులు చూస్తూ నిలబడిపోయింది శశి.

"నడవ్వే బయటికి" బయటికి గెంటింది బామ్మ.

బామ్మ రిక్షా మాట్లాడుతుంటే— శశికి నచ్చలేదు.

"బామ్మా కొంతదూరం నడిచి— అప్పుడెక్కుదాం రిక్షా!" అంది బామ్మ కొంగుపట్టి లాగుతూ—

ఎదర పోతున్న కార్లను చూస్తూ— యిటువంటి కార్లక్రిందే పడతారు హీరోయిన్లు. అప్పుడేమో ఆయన రెండుచేతుల్తోనూ అవలీలగా— మల్లెచెండులా పైకెత్తి కార్లో హాస్పటల్‌లో ఇంటెన్సివ్ కేర్‌లో చేర్చి— పువ్వులూ— పళ్ళూ— బుట్టలతో—

"శశీ నువ్ ఎక్కడబడితే అక్కడ అలా నిలబడి చోద్యం చూస్తే కాదు. ముందు రిక్షా ఎక్కు"— బామ్మ గొంతు ఖంగుమంది. శశి వులిక్కిపడి రిక్షాలో కూర్చుంది.

రిక్షా కదిలింది. గూడులేని రిక్షా—

కృష్ణమీది గాలి— అప్పుడే వెలుగుతున్న మెర్క్యురీ దీపాలు— ఓహ్— బెంజ్‌కారులో పోతున్నట్టువుంది. ఈ రిక్షాని ఏదయినా బెంజ్ కారుగానీ కంటెస్సాగానీ గుద్దేస్తే—

"అంతా సవ్యంగా జరిగితే గుడికొస్తానని కనకదుర్గకు మొక్కుకోవే శశీ" బామ్మ హెచ్చరిక.

"అలాగే బామ్మా— నువ్ మొక్కు— ఎలా మొక్కాలో— యిద్దరం వెళ్దాం" రిక్షా అపరిచితమైన— రద్దీనిండిన రోడ్డుమీద పోతుంటే— భయం భయంగా అనిపించింది శశిరేఖకు.

ఒకవేళ మట్టాలు తాళం వేసుకొని ఏదైనా వూరెళ్తే! ఈ రాత్రిపూట ఎక్కడకు వెళ్ళాలి?

వాళ్ళింటిముందు నిస్సహాయంగా నిలబడ్డ తనని చూసి కనీసం అంబాసిడర్ కారన్నా ఆగి— "మాయింటికి రండి మీకేం భయంలేదని —" ఛ వెధవ వూహాలు— వస్తుంటే సంధి మంత్రంలా—

రిక్షావాడు గుడిదగ్గర దింపేసేడు.

వీధిరేడియో వేవిళ్ళపేరంటాల్లా నీరసంగా వార్తలు చదువుతోంది.

శశి బితుకు బితుగ్గా పెట్టె పట్టుకొని నిలబడింది.

బామ్మ నలుగురయిదుగుర్ని వాకబుచేసి— వివరాలు చెప్పి పావుగంట తరువాత— ఎవరో ముసలమ్మ చూపించగా ఒకగేటు దగ్గిర కొచ్చింది. గేటుముందు నుంచి మురుక్కాలవ పారుతోంది. పైన సన్నగా నాపరాయి. గేటు తీసుకొని లోపలకు వెళ్ళేక—

యిక సున్నం వేసినా— మాకక్కర్లేదన్నట్టు అలిగి కూర్చున్న గోడలు — పెచ్చులూడిన అరుగులతో— మూడు వాటాలు.

శశికాళ్ళు ఏవాటాదగ్గరకు వెళ్ళాలో తెలియక మొరాయించాయి. బామ్మ రెండోవాటా దగ్గర కుర్రాణ్ణి వాకబు చేసి—

"రావేశశీ యిదేయిల్లు" అంటూ ఏనుగెక్కినంత ఆనందంగా కేకేసింది బామ్మ.

అమ్మయ్య అనుకొని మరిచిపోయిన వూపిర మళ్ళీ పీల్చుకొని శశి మెట్లెక్కి— పెట్టె అరుగుమీద పెట్టింది.

"ఎవరు కావాలండీ" ఒక లావుపాటావిడ చేతులు కొంగుకు తుడుచుకుంటూ అడిగింది విసుగును కప్పిపుచ్చుకుంటూ.

## రమణ కేంద్రంలో ఉత్సవాలు

సెప్టెంబర్ 1వ తేదీన జిన్నూరు శ్రీ రమణ కేంద్రంలో తృతీయ వార్షిక వుత్సవాలు, రమణ భగవాన్ తిరువన్నామలై చేరిన పుణ్యదినోత్సవం భక్తులు జరుపుకున్నారు. ప్రత్యేక అర్చనల తరువాత శ్రీ ఎం.అప్పాజీ అధ్యక్షత వహించిన సభలో సర్వశ్రీ కుదుమూరి నారాయణదాసు, ఎస్.వి.ఎ.ఆర్.శాస్త్రి, పేరివర్ల వెంకట సుబ్బరాజు వుపన్యసించారు. శ్రీ పెన్మెత్స సుబ్బరాజు వందన సమర్పణ చేశారు.

సెప్టెంబర్ 24 నుంచి ఆశ్రమంలో మొదలైన దేవీ నవరాత్రి వుత్సవాలు విజయదశమి సాయంత్రం శకు వృక్ష పూజతో ముగిసాయి.

## ఉపాధ్యాయ దినోత్సవం

విజయవాడలోని మాంటిస్సోరీ విద్యాసంస్థలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని విశేష శ్రద్ధాసక్తులతో జరుపుకున్నారు. మహిళా కళాశాల డైరెక్టర్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన సభలో బి.ఇడి. కళా

# సమాచారమ్

శాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆంగ్లోపన్యాసకులు శ్రీ రామమూర్తి, హైస్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సుబ్బలక్ష్మిమూర్తి, మాంటిస్సోరి పాఠశాలల ప్రధానోపాధ్యాయినులు, విద్యార్థి నాయకులు ప్రసంగించారు.

## జి.ఎన్.ఆర్. మూర్తి మెమోరియల్ నాటక పరిషత్

మహానటుడు, ప్రయోక్త, దర్శకుడు స్వర్గీయ జి.ఎన్.ఆర్.మూర్తి స్మృత్యర్థం నాటక పోటీలు 1988 జనవరి 22 నుంచి - 26 వరకు విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వస్తారు. ఈ సారి పరిషత్‌లో కేవలం నాటకాలకు మాత్రమే పోటీలు నిర్వహిస్తారు. నూతన రచనలకు, పరిషత్‌లో తొలి ప్రదర్శనలకు ప్రత్యేక ప్రోత్సాహక పారితోషికాలు వుంటాయి. దరఖాస్తు ఫారాలు స్వీకరించేందుకు ఆఖరు తేదీ 15-11-1987. వివరములకు ప్రధానకార్యదర్శి, శ్రీ జి.ఎన్.ఆర్. మూర్తి మెమోరియల్ నాటక పరిషత్, కేరాఫ్, స్వదేశీ ఖాదీ భండార్, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520 002 లను సంప్రదించ వచ్చును.

బామ్మ నోరు పెగల్చుకొని.

లోపల ఆవిడతాలూకు యిద్దరు పిల్లలూ ఎందుకో హోరాహోరీ పోరాటం సాగిస్తున్నారు.

"అవును" అంది ఆవిడ అయితే ఏం చెయ్యమంటావ్ అన్నట్టు.

"నేను సింహాద్రమ్మకు పెద్దమ్మనమ్మా. సింహాద్రమ్మ— తల్లీ— నేనూ స్వయంగా తోటికోడళ్ళం" అంది బామ్మ. ఈవిడ రానివ్వకపోతే ఎక్కడికి పోవడం అన్న భయం బామ్మ గొంతులోకి వచ్చేసింది.

శశికి అదేభయంతో కాళ్ళు వణికేయి. కార్లు— కంటెస్సాలూ గుర్తు రాలేదు. ఈవిడ ఈ రాత్రికి తలదాచుకోనివ్వకపోతే ఎక్కడకు పోవడం— అన్న భయంకరమైన సమస్య ఎదురుగ్గా నిలబడింది.

"సింహాద్రమ్మగారు యిక్కడుండటంలేదు. ఆవిడెక్కడో కోరుకొండలో ఒక్కర్తే వుంటోంది. మీరు ఆవిడకోసం వచ్చినట్టున్నారు." ఆవిడ గుమ్మానికడ్డంగా నిలబడి— మీరింక వేళ్తే తలుపేసుకోవాలి అన్నట్లుగా అంది.

శశి చుట్టూ చూసింది. చీకటి దట్టమైపోతోంది.

శశికి కళ్ళమ్మట నీరు జలజలా రాలిపోయాయి. జరుగుతున్న వాస్తవానికి.

పర్సులోనించి కాగితం తీసి "చూడండి. మీరు మా అక్కయ్య లాంటివారు. నాకు యిదిగో — యీ ఆఫీసులో వుద్యోగం వచ్చింది. రేపు పదింటికి జాయినవ్వాలి. సింహాద్రమ్మత్తయ్య వుంటారని బామ్మ ధైర్యంగా తీసుకొచ్చింది. ఆవిడ లేరు. యిక యీవూర్లో మాకెవరూ తెలియదు. ఈ ఒక్కరాత్రీ మీయింట్లో వుండనిస్తే రేపు సాయంత్రానికల్లా ఏదోచోటు చోటు చూసుకొని బామ్మని తీసుకుపోతాను. మేము టిఫిన్ తినేసే వచ్చాం. మీరు వూరికినే కాస్త వుండనిస్తే చాలు." అంది శశి ప్రాధేయపూర్వకంగా. ఆవిడ ఒక్క నిమిషం నిలబడి "ఆయన లేరు— వచ్చాక ఏమంటారో — సరేరండి తరువాత చూద్దాం." అంది గుమ్మాని కడ్డం తొలగి.

అమ్మయ్య— అనుకొని శశి బామ్మని లోపలికి తీసికెళ్ళింది.

రాత్రి తొమ్మిది గంటలయింది— బామ్మతోటికోడలి మనవడు— రాఘవరావు యింటికొచ్చేసరికి. ఆయన ఆఫీసయ్యాక ఏదోకొట్లో పద్దులు రాస్తాడట. ఎంతవచ్చినా పిల్లల చదువులకీ— యింటద్దెకీ సరిపోడం లేదు— అంటూ జానకి ఆర్థిక బాధల్ని చెప్తూనే కాస్త వేడిటీ కాసి యిచ్చింది.

అత్తగారి దూబరాతనాన్నీ— సాధింపుల్నీ ఏకరువు పెడుతూనే— శశిని భోజనం చెయ్యమని బలవంతం చేసింది.

ఆ రెండు యిరుకు గదులకూ— మూడువందలు యిస్తున్నాం అనేటప్పటికి శశికి గుండె బేజారెత్తింది.

తనకొచ్చే ఐదువందల్లో ఎంతఅద్దె యివ్వగలదు?

బామ్మకొచ్చే నూటయాభైలో అద్దెకోగది దొరికితే — "నూటయాభైకి గదా!" పెదవి విరిచింది జానకి. అసలువయసుకంటే పదేళ్ళు పెద్దవాడిలా వున్న రాఘవరావు— నూటయాభైకే గది చూస్తానని హామీ యిచ్చాడు.

మర్నాడు తొమ్మిదిగంటలకే— ఆఫీసుకి బయల్దేరింది శశి. బస్టాండుకు దిగబెట్టి— ఏ నెంబర్ బస్ ఎక్కి ఎక్కడ దిగాలో చెప్పి వెళ్ళిపోయాడు రాఘవరావు.

ఆర్డర్ కాపీ చేత్తో తడుముకొని— నిబ్బరంగా నిలబడింది. ఆఫీసర్ ఎటువంటివాడో— ఎంత వయసుంటుందో— ఆరడుగుల పొడుగు— నొక్కుల జుత్తు— ఇన్‌షర్ట్‌తో— స్మార్ట్‌గవున్న ముప్పయ్యేళ్ళ యువకుడు కళ్ళముందు మెదిలాడు.

తను టైపు చెయ్యడం పూర్తవగానే రండి డ్రాప్ చేస్తానని తన ప్లిమత్ కారులో లిఫ్ట్ యిచ్చే దృశ్యం మదిలో కదలాడింది. విశాలమైన బిల్డింగ్— ఎదర పెద్దలాన్— పాలరాతి సుందరి చేతిలో నుంచి నీళ్ళను చిమ్ముతూ ఫౌంటెన్‌ను వూహించుకుంటూ— అప్పుడే వచ్చిన బస్ ఎక్కేసింది.

బస్ దిగాక— తలసర్దుకొని— ఠీవిగా నడిచి వెళ్ళడం ఎందుకని రిక్షా ఎక్కింది— ఎడ్రస్ చెప్పి.

పెద్దపెద్ద బిల్డింగులన్నీ దాటించేసి— ఒక సందులో నాలుగైదు లారీలు ఆగివున్న— పాతబిల్డింగు ముందు ఆగింది రిక్షా. శశి వుసూరుమంటూ లోపలికి వెళ్ళింది.

హాల్లో నాలుగైదు టేబిళ్ళూ— వాటివెనుక పని చేసుకుంటున్న గుమస్తాలూ వున్నారు. శశిని చూసి ఆశ్చర్యంగా— మొకాలు చూసుకున్నారు. ఒకతను— ఆర్డర్ కాపీ తీసుకొని— క్రొత్త టైపిస్ట్ అంటూ అందరికీ పరిచయం చేసి— ఉద్యోగంలో జాయిన్ చేసుకున్నాడు. మధ్యాహ్నం వచ్చేడు ప్రొప్రయిటర్. అప్పటికే యింట్రెస్ట్ పోయింది శశికి. శశి రోజూ పదింటికి ఆఫీస్‌కి చేరుకోడం— యిచ్చినకాగితాలు టైపు చెయ్యడం ఐదుగంటలకి బయటికి రావడం. తన నూటయాభై రూపాయల యిరుకుగదిలోకి చేరుకొని— వంట— అంట్లు— బట్టలు— సరుకులు— కూరలు— బామ్మకు మందులు— ఆలోచనకు— తావులేకుండా రోజులు పరిగెడుతున్నాయి.

ఆ రోజు ఆఫీసులో జీతం యిస్తూ యాభైరూపాయల యింక్రిమెంట్ యిచ్చారు.

అబ్బా అప్పుడే సంవత్సరం అయిపోయిందా— అనుకుంది— అందరికీ టీలూ— టిఫిన్లూ తెప్పించింది.

మధ్యాహ్నం ప్రసాద్ కాగితాలు తీసుకుంటూ— "శశిరేఖగారూ— మీతో మాట్లాడాలి. సాయంత్రం వెళ్ళేటప్పుడు నాతోచెప్పండి." అన్నాడు.

ఆఫీసులో కాస్త హుషారుగా— పడుచుగావున్న కుర్రాడు— అతను ఒక్కడే.

శశికి మళ్ళీ మొహంలోకి కళ వచ్చినట్లయింది.

ప్రసాద్ ఏం మాట్లాడతాడు? సంవత్సరంనించి చూస్తున్నాడు కదా— చాలా నెమ్మదయింది. హుందాగా వుంటుంది. పెళ్ళి చేసుకుంటే యిలాంటి అమ్మాయినే చేసుకోవాలి అనుకొని నిర్ణయించుకొన్నాడేమో. తన అభిప్రాయం— అడుగుతాడేమో— పరవాలేదు. ఒప్పేసుకోవచ్చు. పెద్ద జీతగాడు కాకపోయినా— గొప్ప అందగాడు కాకపోయినా— సరిపెట్టేసుకోవచ్చు—

అనుకుంది శశి. ఏదైనా— మోటార్ సైకిల్ మాత్రం— తప్పనిసరిగా కొనుక్కోవాలి. స్కూటర్ మీద ప్రయాణం— ఆ దర్జాయే వేరు. సాయంత్రం అయిదయింది.

ప్రసాద్ వచ్చి శశి డెస్క్‌కి ఎదురుగా స్టూలు లాక్కొని కూర్చున్నాడు. హోటల్ కెళదాం— పార్కులో మాట్లాడుకుందాం అనలేదు. యింతమంచి విషయాన్ని యీ ఆఫీసులోనా చెప్పకోడం! అనిపించింది శశికి. కనీసం కోకోకోలా అన్నా తాగుతూ చెప్పకుంటే...

ప్రసాద్ డైరెక్టుగా విషయంలోకి వచ్చేసేడు.

''వెంకటరమణగారంటే మీ వుద్దేశ్యం ఏమిటి''? శశిరేఖ వులిక్కిపడింది.

ఒదులు ఫేంటూ— చొక్కా— నలుపూ తెలుపూ. కలిసిన జుట్టూ మధ్యవయసును దాటేసిన వెంకటరమణ— కళ్ళముందు కదిలాడు.

''మీరు వచ్చేముందే ఆయన భార్య జబ్బుచేసి చనిపోయింది. మొగల్రాజపురంలో ఒకడాబా వుంది. ఒకవాటా అద్దెకిచ్చి యింకోవాటాలో వుంటున్నారు. యిద్దరు పిల్లలు. పెద్దాడికి పద్నాలుగేళ్ళు— అమ్మాయికి పన్నెండేళ్ళు. పిల్లలకి సవతిపోరన్న వుద్దేశ్యంతో ద్వితీయానికి సిద్ధపడలేదు. మిమ్మల్ని ఏడాదినుంచి చూసేక ఆయన యీ అభిప్రాయానికి వచ్చేరు. మీరు యింటిదగ్గర బాగా ఆలోచించి చెప్పండి. సరైన పోషణ లేక కొంచెం పెద్దాడిలా కనిపించినా ఆయన వయసు నలభైకి మించిలేదు''. అన్నాడు ప్రసాద్ వ్యవహార కర్తలాగ.

శశికి మళ్ళీ కల చెదిరిపోయింది.

ముక్కుమీదకు జారే కళ్ళజోడుతో— ఛీ— ఆ రెండోపెళ్ళివాడినా తను చేసుకోడం— అంతఖర్మేం తనకి—? సొరుగు తాళం వేసుకొని వుక్రోషంగా బయటికి వచ్చింది. వంట చేస్తున్నా— భోజనం చేస్తున్నా అవే ఆలోచనలు. బామ్మతో చెప్తేనో— తల్లీతండ్రీ పోయినదగ్గర్నుంచీ పాపం బామ్మే చూసుకుంటోంది తనను. బామ్మకు ఒకటే కోరిక— తనను ఒకయింటిదాన్ని చెయ్యాలని. వెయ్యిరూపాయలయినా బ్యాంకుబాలన్స్ లేని బామ్మ తనకు పెళ్ళేం చేస్తుంది.

ప్రసాద్‌ని తిట్టుకుంటూ అంట్లుతోమింది. మంచం మీద పడుకున్నాక— దోమలు గీపెడుతుంటే— ఎంత కాలమో యీ యిరుకుగది అనిపించింది. తనకు యాభై పెంచితే— గది అద్దె యిరవై పెంచారు. తను రిటైరయ్యేనాటికి పదిహేనువందల జీతం వస్తే— ఈ గదికి ఐదువందలు యిస్తూ— యీ యిరుకు గదిలోనే— మైగాడ్.

వెంకటరమణకు స్వంత యిల్లుందట. అతణ్ణే చేసుకుంటే ఈ అద్దెకొంప బాధ తప్పుతుంది కనీసం. సరుకులూ— కూరలూ తెచ్చుకోనక్కరలేదు. మందులూ మాకులూ అతనే చూసుకుంటాడు.

బామ్మ వుండబట్టి కొద్దిగా అండగా వుంటోంది. ఆవిడ కాస్తా పోతే— తనకు పలకరించే దిక్కెవరు? వెంకటరమణను చేసుకుంటే— బాధ్యత వహించే మొగుడు— కొడుకు— కూతురు— యిరుగూ— పొరుగూ— యిల్లూవాకిలీ— తోడూనీడా అన్నీ వుంటాయి. అతణ్ణే చేసుకుంటే తన సమస్యలు కొన్నయినా తీరతాయి. యింకానయం ప్రసాద్‌ని పట్టుకొని అప్పుడే తిట్టిపొయ్యలేదు. ఆరడుగుల అందగాడు— ప్లిమత్ కారూ - దృష్టిలోకి రాలేదు శశికి—


స్వంతయింట్లో పెరట్లో పూసిన చామంతుల్ని కోసి కూతురు తలలో పెడుతున్నట్లుగా వూహించుకుంటూ నిద్రలోకి జారుకుంది శశిరేఖ.

# విజయవాడలో జాజ్ జలపాతం

## శ్రీ కనకదుర్గ కళాసమితి అపురూప సమర్పణ

విజయవాడలో దాదాపు 36 సంవత్సరాల నుంచీ కళామతల్లికి సేవ చేస్తున్న కనకదుర్గ కళాసమితి తమ 36వ వార్షికోత్సవాల సందర్భంగా అక్టోబర్ 1 నుంచి 5వ తేదీ వరకు సంగీత, నృత్య కార్యక్రమాలు, ప్రముఖులకు సన్మానాలు ఏర్పాటుచేసింది.

ప్రారంభ సభలో ప్రముఖ సంగీత విద్వాంసుడు, వాగ్గేయకారుడు శ్రీ బాల మురళీకృష్ణకు ఘనంగా సన్మానం జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ బలరామ్ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆనాటి సభకు విశాలాంధ్ర ఎడిటర్ శ్రీ సి. రాఘవాచారి అధ్యక్షత వహించారు. శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు సభని ప్రారంభించారు. తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ బాల మురళి 'ఉత్తమ గాయకుడు వాగ్గేయకారుడే' అని అన్నారు. సన్మాన సభ తర్వాత



జరిగిన పద్మశ్రీ కె.వి. నారాయణస్వామి గాత్ర కచేరీ శ్రీ అన్నవరపు, శ్రీ దండమూడి వాద్య సహకారంతో వీనులకు విందు అయింది.

రెండవరోజు ప్రముఖ తమిళ కవి శ్రీ సుబ్రమణ్య భారతి మనుమడు శ్రీ రాజకుమార్ భారతి కర్ణాటక గాత్ర సంగీత కచేరీ, అరుదైన గంభీరవాణి పూర్ణ లలిత రాగాలతో రక్తి కట్టింది. శ్రీ కె. శేషాద్రి, శ్రీ కె. వీరభద్రరావు వాద్య సహకారం అందించారు.
హారంగా సాగింది.

ఈ ఐదు రోజుల కార్యక్రమాలకు హైలైట్‌గా భాసించింది అక్టోబర్ 4న ఏర్పాటైన అమెరికన్ జాజ్ మ్యూజిక్. దాదాపు పదిహేను సంవత్సరాలుగా 'ది లాస్ట్ గాంజో బ్యాండ్' పేరులో ప్రదర్శనలు ఇస్తున్న అమెరికన్లు బాబ్ లివింగ్‌స్టన్, జాన్ ఇన్‌మాన్‌ల సంగీత సభలను మన దేశంలో వారి పర్యటన సందర్భంగా

మూడవ రోజు శ్రీ ద్వారం సత్యనారాయణ, కుమారి ద్వారం మంగ తాయారు, శ్రీ ద్వారం దుర్గాప్రసాదరావుగార్ల వాయులీనత్రయ విన్యాసం మనో కొచ్చిన్, కోయంబత్తూరు, విశాఖపట్టణం, విజయవాడలలో యునైటెడ్ స్టేట్స్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (మద్రాస్) వారు ఏర్పాటుచేశారు. ఎలెక్ట్రిక్ గిటార్ వాదన తోడుగా రాక్, ఫోక్, బ్లూగ్రాస్ పాటలు. ఎంతో హుషారుగా ప్రేక్షకులకు ఆనందోత్సాహాల్ని అందించాయి. గంటన్నరపాటు సాగిన ఈ ప్రదర్శనకు డ్రమ్స్ మీద శ్రీ సురేష్ (విజయవాడ వాస్తవ్యుడు) సహకరించారు. ఆనాటి ఈ కార్యక్రమం భాషాభేదాన్ని త్రోసిరాజని విశేష కరతాళ ధ్వనులతో సభాస్థలిని ప్రతిధ్వనింపచేసింది.

సమితి వార్షికోత్సవాలకు ముగింపు కార్యక్రమంగా సోమవారం అయిదవ తేదీన ప్రముఖ మృదంగ విద్వాంసుడు, ప్రభుత్వ సంగీత కళాశాల లెక్చరర్ శ్రీ కె. వీరభద్రరావుకు సన్మానం జరిగింది. పిమ్మట శ్రీ వెంపటి చినసత్యం శిష్యురాలు, 'నృత్యాలయ' డైరెక్టర్ శ్రీమతి కొత్తపల్లి పద్మ తన బృందంతో 'భక్త ప్రహ్లాద' నృత్య నాటిక ప్రదర్శించారు. ప్రహ్లాదుడిగా చిరంజీవి స్మిత అభినయం ఎంతో చక్కగా వుంది. హిరణ్యకశిపుడిగా కుమారి శార్వరి, లీలావతిగా కల్పనారావుతో పాటు పార్వతి, రాధిక, పద్మ, సావిత్రి మొదలైనవారు తమ పాత్రలకు తగినట్టు నృత్యాభినయం కావించారు. శ్రీమతి పద్మ కృషి, దీక్ష ఈ నృత్య నాటిక రసవత్తరంగా సాగడానికి తోడ్పడింది. అలాగే శ్రీ మల్లిక్, లక్ష్మీ నరసమ్మల మృదుమధుర గానం కార్యక్రమానికి జీవం పోసింది.

—కల్పనా రెంటాల